### రచయిత్రి తుర్లపాటి రాజేశ్వరికి

# కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం

- ఒడియా నవల 'దాడీ బుధా'ను 'ఈతచెట్టు దేవుడు' పేరిట తెలుగులోకి..



న్యూఢిల్లీ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) ప్రముఖ రచయిత్రి తుర్లపాటి రాజేశ్వరికి ఈ ఏడాది కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారం లభించింది. ప్రముఖ ఒడియా రచయిత, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత గోపీనాథ్ మహంతి రచించిన 'దాడీ బుధా' అనే నవలను తెలుగులో 'ఈతచెట్టు దేవుడు' పేరిట అనువదించినందుకు తుర్లపాటిని ఈ పురస్కారం వరించింది. ఒడిశాలోని బరంపురంలో నివసిస్తున్న తుర్లపాటి రాజేశ్వరి ఒడియా నుంచి తెలుగులోకి అనేక రచనల్ని అనువాదం చేశారు. బరంపురంలో ఆమె అనేక సంవత్సరాలు అధ్యాపకురాలిగా పనిచేసిన తర్వాత పదవీవిరమణ చేశారు. స్వతంత్రంగా కూడా తెలుగు సాహిత్యంలో రచనలు చేశారు. కాగా, తెలుగుతో పాటు 21 భాషల్లో అనువాద పురస్కారాలను శుక్రవారం కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి కె. శ్రీనివాసరావు ప్రకటించారు. తెలుగు అనువాద పురస్కారాన్ని ఏకగ్రీవంగా నిర్ణయించిన న్యాయనిర్ణేతల్లో 'ఆంధ్రజ్యోతి' ఢిల్లీ ప్రతినిధి ఎ. కృష్ణారావు, ప్రముఖ రచయితలు దాసరి అమరేంద్ర, గుడిపాటి వేంకటేశ్వర్లు ఉన్నారు.